# ఒక సవరణ



రచన

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

# ఒక సవరణ

రచన

**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ**
**మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అనువాదము

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

ప్రచురణ

నజారత్ నష్రో ఇషాఅత్
సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

Oka Sawarana

(Ek Galti ka Izala)

(Hadhrat Mirza Gulam Ahmad of Qadian)
Promised Massiah Alihissalam
Urdu

Telugu Translation
Hafiz Syed Rasool Niyaz

First Edition : 2015

Copies : 1000

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ISBN: 978-93-83882-52-6

ఇతర వివరములకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نحمدہٗ ونصلی علی رسولہ الکریم وعلیٰ عبدہ المسیح الموعود

# ఒక సవరణ

మన జమాఅత్‌లోని కొందరికి మా ప్రకటన, నిదర్శనములు పూర్తిగా తెలియవు. పుస్తకములను శ్రద్ధగా తిలకించే అవకాశము కూడ వారికి లభించలేదు. వారొక చెప్పుకోదగ్గ సమయము వరకు మా సహవాసములో యుండి తమ అవగాహనను పూర్తి చేసుకోలేదు. కనుక కొందరు వ్యతిరేకుల ద్వారా ఎదురైన ఒక విమర్శకు వారు వాస్తవ విరుద్ధమైన సమాధానమిత్తురు. అందుకే సత్యవంతులైనను వారికి అవమానము ఎదురగుచుండును. గత కొద్ది రోజుల క్రితం ఒక వ్యతిరేకి విమర్శించుచు ఒక సభ్యునితో మీరు బైఅత్ చేసిన వ్యక్తి సందేశహరుడను, ప్రవక్తనని ప్రకటించినాడని అనెను. ఇది సరికాదని ఖరాఖండిగా సమాధానమివ్వబడెను. వాస్తవానికి ఇటువంటి సమాధానము సరియైనది కాదు. అల్లాహ్ తరపున నాపై అవతరించుచున్న పవిత్ర సువార్తవాణిలో ఒక్క సారి కాదు వందల సార్లు ప్రవక్త, అవతారపురుషుడు, సందేశహరుడు అనే పదములున్నవను విషయము సత్యము. ఇటువంటి పదములు లేవు అను సమాధానము ఎట్లు సరియైనది అగును. ఇప్పుడు గతము కంటే స్పష్టముగా, ఖచ్చితముగా ఈ పదములు

యున్నవి. 22 సంవత్సరముల క్రితము ప్రచురితమైన బరాహీనె అహ్మదియ్యాలో ఈ పదములు తక్కువేమి లేవు. బరాహీనె అహ్మదియ్యాలో ప్రచురితమైన దైవ వాక్కులలోని ఒక దైవవాణి ఇట్లు గలదు.

هُوَ الَّذِيْٓ أَرْسَلَ رَسُولَهُ بِالْهُدٰى وَدِينِ الْحَقِّ لِيُظْهِرَهُ عَلَى الدِّينِ كُلِّهِ ۔

*(బరాహీనె అహ్మదియ్య పుట 498 దర్శించుము)*

ఇందులో నన్ను స్పష్టముగా ప్రవక్త అని సంబోధించబడెను. మరల ఈ పుస్తకములోనే నా గురించి ఈ దైవవాణి గలదు. جَرِيُ اللهِ فِيْ حُلَلِ الْاَنْبِيَآءِ అనగా సందేశహరుల రూపంలో అల్లాహ్ ప్రవక్త. *(బరాహీనె అహ్మదియ్య పుట 504 దర్శించుము)* మరల ఇదే పుస్తకములో ఈ సంభాషణకు సమీపములోనే ఈ దైవవాణి కూడ యున్నది.

مُحَمَّدٌ رَّسُولُ اللهِ وَالَّذِينَ مَعَهٗٓ أَشِدَّآءُ عَلَى الْكُفَّارِ رُحَمَآءُ بَيْنَهُمْ

ఈ దైవవాణిలో నా పేరు ముహమ్మద్, రసూల్ అని తెలుపబడెను. బరాహీన్ పుట 557లో ఈ దైవవాణి కూడ యున్నది. "ప్రపంచమునకు ఒక హెచ్చరించు వ్యక్తి వచ్చెను". దీనిని "ప్రపంచమునకు ఒక ప్రవక్త వచ్చెను". అని కూడ చదువబడెను. ఇటులనే బరాహీనె అహ్మదియ్యాలో అనేక చోట్ల నన్ను ప్రవక్త అను పదముతో సంబోధించబడెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అయినందున మరో సందేశహరుడు ఎట్లు రాగలడను ప్రశ్న తలెత్తవచ్చును. దీని సమాధానము ఇట్లు గలదు. అటులైనచో ఎటువంటి పాత లేదా క్రొత్త సందేశహరుడు రాలేడు. కనుక మీరెలా హజ్రత్ ఈసా అలైహిస్సలాంను చివరి కాలములో

అవతరింపజేయుదురు. పైపెచ్చు వారిని సందేశహరులుగా నమ్ముదురు. 40 సంవత్సరముల వరకు ప్రవక్తృత్వ వాణి కొనసాగి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును మించునని మీ విశ్వాసము. నిస్సందేహముగా ఇటువంటి విశ్వాసము పాపమే. ఈ విశ్వాసము పూర్తిగా అసత్యమని సూక్తి وَلٰكِنۡ رَّسُوۡلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ, హదీసు لَا نَبِیَّ بَعۡدِیۡ సాక్ష్యమిచ్చుచున్నది. కాని మేము ఇటువంటి విశ్వాసములకు పూర్తిగా విరుద్ధము. మేము ఈ సూక్తి وَلٰكِنۡ رَّسُوۡلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ని సత్యమైనదని పూర్తిగా విశ్వసింతుము. ఈ సూక్తిలో ఒక భవిష్యవాణి యున్నది. అది మా వ్యతిరేకులకు తెలియదు. అదేమనగా అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత భవిష్యవాణీల ద్వారములు ప్రళయ దినము వరకు మూసివేయబడినవి. ఒక హిందువు, యూదుడు, క్రైస్తవుడు లేదా నామమాత్రపు ముస్లిం సందేశహరుడు అను పదమును తన కొరకు నిరూపించే అవకాశము లేదు. ప్రవక్తృత్వ కిటికీలన్ని మూసివేయబడినవి. కాని సత్య జీవితము అనగా ప్రవక్తలో లీనమగు ఒక కిటికీ తెరిచియున్నది. ఈ కిటికీ ద్వారము నుండి అల్లాహ్ వద్దకు వచ్చు వ్యక్తి అదే ప్రవక్తృత్వ దుప్పటి అనగా ముహమ్మదీయ ప్రవక్తృత్వ దుప్పటి ధరింపబడును. అందుకే అతను సందేశహరుడగుట విచిత్రము కాదు. ఎందుకనగా అతడు స్వయముగా కాక సందేశహరుని చెలిమ నుండి తన కొరకు కాక అతని వైభమునకు పొందును. అందుకే ఆకాశమున అతని పేరు ముహమ్మద్, అహ్మద్ అగును. దీని భావమేమనగా ఛాయ రూపంలో అయినా ముహమ్మద్ ప్రవక్తృత్వము మరొకరికి కాక ముహమ్మద్‌కే లభించెను. కనుక ఈ సూక్తి

مَا كَانَ مُحَمَّدٌ أَبَآ أَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ۔ వాస్తవానికి ఇట్లు గలదు.

لَیس محمّد اَبَا اَحَدٍ مِّن رِّجَال الدُّنیا ولٰکن ھو ابٌ لِرجَال الاٰخِرۃ لانّہ خاتم النَّبیّین ولا سبیل الی فیوض اللہ من غیر توسّطہٖ

నా ప్రవక్తృత్వము నా ఆత్మ వలన కాక ముహమ్మద్, అహ్మద్ వలన గలదు. ప్రవక్తలో లీనమైనందుకు నాకీ నామము లభించినది. అందుకే ఖాతమున్నబియ్యాన్ భావములో తేడా రాలేదు. కాని ఈసా అలైహిస్సలాం అవతరించడంతో తప్పక తేడా వచ్చును. నిఘంటువు ప్రకారము అల్లాహ్ నుండి ఒక విషయము తెలుసుకొని పరోక్ష వార్తనందించు వ్యక్తి సందేశహరుడను విషయము కూడ గుర్తుంచుకోవలెను. ఎక్కడెక్కడ ఈ అర్థము వచ్చునో అక్కడక్కడ సందేశహరుడను పదము కూడ ఉపయోగించ వచ్చును. సందేశహరుడు ప్రవక్త కావలెనను నిబంధన గలదు. ఈ لَا يُظْهِرُ عَلٰى غَيْبِهٖٓ أَحَدًا ○ إِلَّا مَنِ ارْتَضٰى مِنْ رَّسُوْلٍ۔ (అల్‌జిన్:27,28) సూక్తి నిరోధించునందున అతడు ప్రవక్త కానిచో పవిత్ర పరోక్ష విషయము అతనికి లభించదు. ఈ భావములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత సందేశహరున్ని నిరాకరించినచో ఈ సమాజము దైవవాణి, దైవసంభాషణ అదృష్టము కోల్పోయినదని విశ్వసించుట తప్పనిసరి అగును. అల్లాహ్ తరపున పరోక్ష వార్తలు ఎవరి ద్వారా వెలువడునో ఈ لَا يُظْهِرُ عَلٰى غَيْبِهٖ సూక్తి ప్రకారము అతడు తప్పక సందేశహరుడనబడును. అల్లాహ్ తరపున అవతరించిన వానిని మనము ప్రవక్త అందుము. తేడా ఏమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లం తర్వాత నూతన శాసనము అవతరించబడు సందేశహరుడు, వారి మాధ్యస్థము లేనిదే ప్రవక్తలో లీనమై ఆకాశమున ముహమ్మద్, అహ్మద్ అను నామములు పొందని వ్యక్తి సందేశహరునిగా ప్రళయ దినము వరకు రాలేడు. ఉచితముగనే ప్రవక్తుత్వ బిరుదు ప్రసాదించబడదు. وَمَنِ ادَّعٰى فَقَدْ كَفَرَ ఇటుల ప్రకటించు వ్యక్తి అవిశ్వాసి అగును. వాస్తవానికి అపరిచిత తెర యున్నంత వరకు ఎవరైనా సందేశహరుడు అనబడినచో ఆ వ్యక్తి ఖాతమ్ అను ముద్రను తొలగించు వ్యక్తి అగునను రహస్యము ఖాతమున్నబియ్యీన్‌లో గలదు. కాని ఎవరైనా ఈ ఖాతమున్నబియ్యీన్‌లోనే పూర్తిగా లీనమై అపరిచితము లేనందున అతని పేరే పొందినచో పరిశుద్ధ దర్పణము వలె అతనిలో ముహమ్మద్ ముఖము దర్శనమిచ్చినచో ముద్రను తొలగించకుండానే అతను సందేశహరుడనబడును. ఎందుకనగా అతను ఛాయరూపంలో ముహమ్మదే. ఛాయరూపంలో ముహమ్మద్, అహ్మద్ అని నామకరణం చేయబడిన వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటన చేసినను సయ్యిద్నా ముహమ్మద్ (సల్లం) ఖాతమున్నబియ్యీన్ గానే యుందురు. ఎందుకనగా ఈ రెండవ ముహమ్మద్ (సల్లం) ఆ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపమే, వారి నామమే. కాని ముద్రను తొలగించకుండా ఈసా అలైహిస్సలాం రాలేరు. ఎందుకనగా వారి ప్రవక్తుత్వము వేరే ప్రవక్తుత్వము. ఛాయ రూపంలో కూడ ఎటువంటి వ్యక్తి సందేశహరుడు, ప్రవక్తగా రాలేనిచో (అల్ ఫాతిహాలోని) اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ సూక్తి అర్థమేమిటి. ✡

---

✡ గత సందేశహరుడు, సత్యవంతుడు పొందిన ప్రతి బహుమానము ఈ సమాజము పొందునను వాగ్దానము దీనికి (6వ పుటలో చూడుము)

ఈ భావములో నేను ప్రవక్తుత్వము, అవతరణను తిరస్కరించను. ఈ భావములోనే సహీ ముస్లింలో మసీహ్ మౌవూద్ సందేశహరుడని నామకరణం చేయబడెను. అల్లాహ్ తరపున పరోక్ష వార్తలు పొందు వ్యక్తి సందేశహరుడనక మరే నామముతో పిలువబడునో చెప్పగలరు. **ముహద్దిస్** అని నామకరణం చేయబడునంటే ఏ నిఘంటువులో **తహ్దీస్** అను పదమునకు పరోక్ష వార్తలు పొందువాడని లేదు. కాని ప్రవక్తుత్వమనగా పరోక్ష వార్తలు పొందుట. **నబి** అను పదము అరబి, ఇబ్రానీలో ఒకే విధముగా గలదు. ఇబ్రానీలో ఈ పదమును **నాబి** అందురు. సందేశహరునికి శాసనము తప్పనిసరి కాదు. ఇది కేవలము అనుగ్రహమే. దీని ద్వారా పరోక్ష వార్తలందును. నేను నేటికి సుమారు 150 భవిష్యవాణీలు పొంది స్పష్టముగా

---

(5వ పుట తరువాయి భాగము) గలదను విషయము గుర్తుంచుకొనుము. ఏ ప్రవక్తుత్వములు, భవిష్యవాణీల వలన వారు సందేశహరులనబడిరో అవి ఆ బహుమానములలో గలవు. కాని సందేశహరుడు, ప్రవక్త తప్ప ఇతరులపై పరోక్ష విద్యల ద్వారమును పవిత్ర ఖుర్ఆన్ మూసివేయును. لَا يُظْهِرُ عَلٰى غَيْبِهٖٓ أَحَدًا ○ إِلَّا مَنِ ارْتَضٰى مِنْ رَّسُولٍ۔ సూక్తి తో ఇది స్పష్టమగును. కనుక పవిత్ర పరోక్ష వార్త పొందుటకు సందేశహరుడగుట అనివార్యమగును. ఈ పవిత్ర పరోక్ష వార్త ఈ సమాజమునకు నొసంగబడినదని أَنْعَمْتَ عَلَيْهِمْ۔ సూక్తి సాక్ష్యమిచ్చును. పై సూక్తి మేరకు పవిత్ర పరోక్ష వార్తకు ప్రవక్తుత్వము, అవతారము తప్పనిసరి. ఆ మార్గము నేరుగా మూయబడినది. కనుక ఈ అనుగ్రహము కొరకు ఛాయ, రూపము, ప్రవక్తలో లీనమగు ద్వారము తెరిచి యున్నదని నమ్మవలసి వచ్చును. ఆలోచించుము. సమాప్తం.

పూర్తి అయినట్లు స్వయముగా చూచినాను. అలాంటప్పుడు నేను నా గురించి సందేశహరుడు, ప్రవక్త అను నామమును ఎందుకు తిరస్కరించగలను. అల్లాహ్ స్వయముగా నాకీ నామములు సూచించినప్పుడు నేనెందుకు నిరాకరింతును, అతను తప్ప ఇతరులతో ఎందుకు భయపడుదును. నన్ను పంపిన అల్లాహ్ ప్రమాణముగా, అతనితో అసత్యమును అంటగట్టుట శాపగ్రహీతుల కార్యము. అతడే నన్ను మసీహ్ మౌవూద్ గా చేసి పంపెను. పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను నేను విశ్వసించినట్లు ఇసుమంత కూడ తేడా లేకుండా నాకందిన అల్లాహ్ వాణిని కూడ నేను విశ్వసింతును. వరుస సంకేతములతో దాని సత్యము నాపై స్పష్టమైనది. నాపై అవతరించుచున్న పవిత్ర దైవవాణి హ్రజత్ మూసా, హ్రజత్ ఈసా, హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై తన శాసనమును అవతరింపజేసిన అల్లాహ్ శాసనమని నేను దైవ గృహములో నిలబడి ప్రమాణముతో చెప్పగలను. నా కొరకు భూమ్యాకాశములు కూడ సాక్ష్యమిచ్చినవి. నేను అల్లాహ్ ప్రతినిధినని భూమ్యాకాశములు ప్రకటించినవి. కాని భవిష్యవాణీల అనుసారము తిరస్కరించబడుట కూడ తప్పనిసరి. అందుకే హృదయములపై తెరలు పడియున్న వ్యక్తులు స్వీకరించరు. అల్లాహ్ సదా తన ప్రవక్తలకు సహకరించినట్లు తప్పక నాకు సహకరించునని నాకు తెలుసు. అల్లాహ్ సహాయము వారికి లేనందున నాకెదురుగా ఎవరు నిలబడలేరు. ఎక్కడెక్కడ నేను ప్రవక్తుత్వము, అవతారమును తిరస్కరించినానో అక్కడక్కడ నేను స్వతంత్ర, నూతన శాసనము తేలేదనే భావములో నిరాకరించినాను. నేను స్వతంత్ర సందేశహరుడను కూడ కాదు. నేను విధేయతార్హత గల ప్రవక్తతో

అంతర్గత శుభములు పొంది నా కొరకు వారి పేరు పొంది, వారి మాధ్యముతో అల్లాహ్ నుండి పరోక్ష విద్యను పొందు భావములో మాత్రమే సందేశహరుడను, ప్రవక్తను. నూతన శాసనరహిత సందేశహరున్ని కాదని నేనెప్పుడు నిరాకరించలేదు. వాస్తవానికి ఈ భావములోనే అల్లాహ్ నన్ను సందేశహరునిగా, ప్రవక్తగా పిలిచెను. కనుక ఇప్పటికి ఈ భావములో నేను సందేశహరుడను, ప్రవక్తను కాదని నేను నిరాకరించలేదు. నా వాక్యము.

من نیستم رسول و نیاوُردہ اَم کتاب

(అనగా నేను (స్వతంత్ర) ప్రవక్తను కాదు, నేను ఎటువంటి నూతన గ్రంథము తేలేదు.) నేను శాసనరహితుడనని మాత్రమే దీని అర్థము. నేను సందేశహరుడను, ప్రవక్త అని నామకరణం చేయబడినను ఈ శుభములన్ని నేరుగా లభించలేదని అల్లాహ్ తరపున నాకు తెలుపబడిన విషయమును విస్మరించకుండా తప్పక గుర్తుంచుకోవలెను. ఆకాశమున నున్న పవిత్ర ఉనికి ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక శుభములు నాకు లభించినవి. ఈ మాధ్యమును గుర్తుంచుకొని, వారిలో నుండి వెలువడి ముహమ్మద్, అహ్మద్ అను నామకరణముతో నేను ప్రవక్తను, సందేశహరుడను. అనగా పంపబడిన, అల్లాహ్ తరపున వార్తలు పొందువాడు. ఈ విధముగా ఖాతమున్నబియ్యీన్ ముద్ర సురక్షితముగా నున్నది. ఎందకనగా నేను ప్రతిబింబము, ఛాయరూపంలోనే ప్రేమ దర్పణ ద్వారా ఆ నామము పొందితిని. ఎందుకు అల్లాహ్ నా పేరు సందేశహరుడు, ప్రవక్త అని పెట్టినాడని ఎవరైనా అసంతృప్తికి గురైనచో ఇది అతని అవివేకమగును. ఎందుకనగా నేను సందేశహరుడను, ప్రవక్త అయినచో

దైవత్వ ముద్ర తొలగించబడదు. ✡ అల్లాహ్ నా గురించి ప్రవక్త, సందేశహరుడని నన్ను సంబోధించినట్లు నేను చెప్పినట్లే నా వ్యతిరేకి కూడ హజ్రత్ ఈసా ఇబ్నె మర్యమ్ గురించి మా సందేశహరుడు సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత మరల ప్రపంచములో అవతరింతురని అనునను విషయము స్పష్టమైనది. వారు సందేశహరులైనందున వారి రాకతో నాపై చేయబడు విమర్శయే ఎదురగును. అనగా ఖాతమున్నబియ్యీన్‌లోని అంతిమ అను ముద్ర తొలగించబడును. వాస్తవముగా ఖాతమున్నబియ్యీన్ అయిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత నన్ను ప్రవక్త, సందేశహరుడని సంబోధించడంతో ఎటువంటి విమర్శ తలెత్తదని నేనందును. దీనితో అంతిమ అను ముద్ర కూడ తొలగించబడదు. ఎందుకనగా وَآخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ ۔ సూక్తి అనుసారము ఛాయ రూపంలో

---

✡ ఇది ఎంతో ఉత్తమ విషయము అనగా ఈ విధముగా ఖాతమున్నబియ్యీన్ భవిష్యవాణి ముద్ర తొలగించబడదు, لَا يُظْهِرُ عَلَىٰ غَيْبِهِ సూక్తి ప్రకారము ప్రవక్తుత్వ భావమును మొత్తం సమాజ ప్రజలు కోల్పోలేదు. కాని ఇస్లాం కంటే 6 వందల సంవత్సరముల క్రితం ప్రవక్తుత్వము పొందిన హజ్రత్ ఈసాను మరల దింపడంతో ఇస్లాం పూర్తిగా అంతమగును. ఖాతమున్నబియ్యీన్ సూక్తి స్పష్టమైన తిరస్కరణ అనివార్యమగును. దీనికి బదులు మేము వ్యతిరేకుల దూషణలను వినెదము. కనుక వారు దూషించవచ్చును. وَسَيَعْلَمُ الَّذِينَ ظَلَمُوا أَيَّ مُنْقَلَبٍ يَنْقَلِبُونَ ۔ (అనగా అన్యాయము చేసిన వారు తిరిగి పోవలసిన స్థానమును తొందరలోనే తెలిసికొందురు.) సమాప్తం.

అదే ఖాతముల్ అన్బియాను అని అనేక సార్లు చెప్పినాను. నేటికి 20 సంవత్సరముల క్రితం బరాహీనె అహ్మదియ్యలో అల్లాహ్ నా పేరు ముహమ్మద్ (సల్లం), అహ్మద్ (సల్లం) అని సూచించెను. నన్ను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిగా నిర్ణయించెను. ఈ విధముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా అగుటలో నా ప్రవక్తృత్వము అడ్డంకిగా మారదు. ఎందుకనగా ఛాయను అసలుతో విడదీయరాదు. నేను ఛాయ రూపంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనే. అనగా అన్ని విధాలా సందేశహరులుగా మరొకరు కాక ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమే యుండిరి. నేను ఛాయరూపముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అయినందున ముహమ్మదీయ ప్రవక్తృత్వముతో పాటు ముహమ్మదీయ విశిష్టతలన్ని ఛాయరూపంలో నా ఛాయా దర్పణంలో ప్రతిబింబమైనప్పుడు వేరుగా ప్రవక్తృత్వ ప్రకటన చేసిన మరో వ్యక్తి ఎక్కడున్నాడు. సరే మీరు నా మాట విననిచో మీ హదీసులలో వ్రాసియున్న ప్రకారము అర్థము చేసుకొనుము. ఆ వాగ్దత్త మహ్ది జననము, ప్రవర్తనలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపములో యుండును. అతని పేరు వారి (సల్లం) పేరు ప్రకారముండును. అనగా అతని పేరు ముహమ్మద్ (సల్లం), అహ్మద్ (సల్లం) యుండును. అతని కుటుంబ సభ్యుడగును. ✡ నాలో నుండి అగునని

✡ మా నాయినమ్మ ఒకరు పవిత్ర సాదాత్ అనగా బీ ఫాతీమా వంశమునకు చెందినవారైయుండిరని మా తాత ముత్తాతల చరిత్ర ద్వారా ఋజువైనది. దీనిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ బలపరచిరి. స్వప్నములో నాతో ఇట్లనిరి. (మిగతా భాగము 11వ పుటలో చూడుము)

మరికొన్ని హదీసులలో యున్నది. అతడు ఆధ్యాత్మికముగా ఆ సందేశహరుని నుండి వెలువడునను అతి సున్నితమైన సంజ్ఞ ఇందులో గలదు. అతని ఆత్మకు ప్రతి రూపముగా నుండును. ఇందుకు అతి బలమైన సాక్ష్యము

(10వ పుట తరువాయి భాగము) سلمان منّا اهل البيت على المشرب الحسن నా పేరు సల్మాన్ అని సూచించిరి. అనగా రెండు సలమ్‌లు. అరబ్బిలో సలమ్‌ను సులహ్ అని అందురు. అనగా నా హస్తమున రెండు శాంతి ఒప్పందములు జరుగుట నిర్ణయించబడెను. ఒకటి అంతర్గత కోపమును, విభేదమును దూరము చేయును. రెండవది బయటి శత్రుత్వ కారణములను అంతమొందించి ఇస్లాం వైభవమును చూపి ఇతర మతస్థులను ఇస్లాం వైపు ఆకర్షించును. హదీసులో సల్మాన్ అని వచ్చిన పేరు కూడ నా గురించే అని తెలియుచున్నది. ఎందుకనగా ఆ సల్మాన్ పట్ల రెండు శాంతి ఒప్పందముల విషయం పూర్తి కాదు. నేను పారశీయ సంతతికి చెందిన వ్యక్తినని అల్లాహ్ ప్రమాణముగా తెలుపుచున్నాను. కన్జుల్ ఉమ్మాల్‌లో ప్రస్తావించబడిన హదీసు ప్రకారము పారశీయ సంతతి కూడ ఇస్రాయీల్ సంతతికి చెందినవారే. హజ్రత్ ఫాతిమా సత్యస్వప్నములో తన తొడపై నా తల పెట్టుకొని నేను వారి (సంతానము) లోని వ్యక్తినని నాకు సూచించిరి. ఈ సత్యస్వప్నము బరాహీనె అహ్మదియ్యలో గలదు.(1) సమాప్తం.

(1) బరాహీనె అహ్మదియ్యలో ఈ స్వప్నము ఇట్లు వ్రాసి యున్నది.

"పైన సూచించిన దైవ వాణిలో రసూల్ కుటుంబముపై దురూద్ పంపే ఆజ్ఞలో గల రహస్యమేమనగా దైవ కాంతులు అధికమగుటకు అహ్లె బైఅత్ (రసూల్ కుటుంబ) (మిగతా భాగము 12వ పుటలో చూడుము)

ఏమనగా ఏ ఏ పదములతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బంధమును ప్రస్తావించినారనగా ఇద్దరి నామములను ఒకటి చేసెను. హజ్రత్ మూసా అలైహిస్సలాంనకు యుషూఅ ప్రతిరూపముగా నున్నట్లు ఆంహజ్రత్

(11వ పుట తరువాయి భాగము) ప్రేమకు కూడ మహా గొప్ప ప్రవేశము గలదు. ఏకైక అల్లాహ్ ఆస్థానములో ప్రవేశించు వ్యక్తి ఈ పవిత్రులు, పరిశుద్ధుల వారసత్వము పొందును. సర్వ విద్యలు, విజ్ఞానములలో వారసుడగును. ఇక్కడొక కాంతివంతమైన స్వప్నము గుర్తుకు వచ్చినది. అదేమనగా మగ్రిబ్ నమాజ్ తర్వాత పూర్తిగా స్పృహలో యుండగానే కొద్ది మత్తుతో పోల్చిన కొంత పరోక్ష భావన ఏర్పడి ఒక విచిత్ర ప్రపంచము కనిపించినది. కొందరు వ్యక్తులు త్వర త్వరగా వచ్చినట్లు మొదట చప్పుడు వచ్చినది. అనగా వేగముగా నడిచినప్పుడు పాదముల, పైతాపుల (Socks) చప్పుడు వచ్చినట్లు వచ్చెను. అప్పుడే వైభవమైన, స్వీకరించదగ్గ, అతి అందమైన ఐదుగురు వ్యక్తులు ముందుకు వచ్చిరి. అనగా గౌ॥ దైవ సందేశహరులు సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అలీ (రజి), ఇద్దరు హుసేన్లు (రజి), ఫాతిమా జుహ్రా రజియల్లాహు అన్హుమ్ అజ్మయీన్. గుర్తున్నంత వరకు వారిలో ఒకరు బహుశా హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా అతి ప్రేమానురాగము, ఆప్యాయతతో దయామయురాలైన తల్లి వలె నా తలను తన తొడపై పెట్టుకొనిరి. అనంతరం నాకొక పుస్తకము ఇవ్వబడినది. ఇది అలీ (రజి) రచించిన ఖుర్ఆన్ విశ్లేషణ, ఇప్పుడు అలీ (రజి) దీనిని నీకు అందించుచున్నారని నాకు తెలుపబడెను." (బరాహీనె అహ్మదియ్య సంపుటి 4 పుట 503 - (Foot Note) వివరమునకు వివరము)

సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని తన ప్రతిరూపముగా ప్రకటించదలచిరని స్పష్టమగుచున్నది. ప్రతిరూపమగుటకు ఆ వ్యక్తి కుమారుడు లేదా మనువడు కావలసిన అవసరం లేదు. కాని ఆధ్యాత్మిక సంబంధముల పరంగా ఆ వ్యక్తి ప్రతిరూపము అతనిలో నుండి వెలువడినట్లు వుండవలెను. ఆరంభము నుండే పరస్పర ఆకర్షణ, పరస్పర సంబంధముండవలెను. ఈ భావన ప్రత్యక్షమగుటకు అనివార్యమైన విషయమును వీడి, ఆ ప్రతి రూపము నా మనువడుగునను ఆలోచనలో పడుట ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవమానము గలదు. మనువడగుటకు ప్రతిరూపముతో సంబంధమేల ? ప్రతి రూపమగుటకు ఈ సంబంధము అనివార్యమైనచో కేవలము లోపమైన మనువని విషయమును ఎందుకు ఎన్నుకున్నారు. కుమారుడు కావలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరి తండ్రి అను విషయమును అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఖండించెను. కాని ప్రతి రూపము గూర్చి వార్త నందించెను. ప్రతి రూపము సరియైన విషయము కానిచో وَآخَرِينَ مِنْهُمْ సూక్తిలో వాగ్దత్త మిత్రునిగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఎట్లు భావించబడుదురు. ప్రతి రూపము కాదన్నచో ఈ సూక్తి ఖండన తప్పనిసరి అగును. శారీరక భావనగల ప్రజలు ఆ వాగ్దత్తను ఒక సారి హసన్ (రజి) సంతానము, మరో సారి హుసేన్ (రజి), మరో సారి అబ్బాస్ (రజి) (సంతానమని) సూచించిరి. అతని నామమునకు వారసుడు, అతని సద్గుణములకు వారసుడు. అతని ఆధ్యాత్మికతకు వారసుడు. ప్రతి కోణములో అతని చిత్రమును తనలో ప్రదర్శించును. స్వయముగా కాక సర్వము అతని నుండే పొందును. అతని విద్యను

అందుకొనును. సందేశహరుడను అతని బిరుదు కూడ పొందును. ఈ చిత్రము అసలులోని విశిష్టతను మొత్తం తనలో పొందనిదే ప్రతిరూపమైన చిత్రము పూర్తి కాలేదు. ప్రవక్తుత్వము కూడ ప్రవక్తలోని ఒక విశిష్టతే అయినందున ప్రతిరూప చిత్రములో కూడ ఆ విశిష్టత బహిర్గతమగుట అనివార్యము. ప్రతిరూపమైన ఉనికి తన అసలునకు సంపూర్ణ చిత్రమగునని సందేశహరులందరు నమ్ముచు వచ్చినారు. తుదకు పేరు కూడ ఒక్కటే అగును. ప్రతిరూపముగా ముహమ్మద్, అహ్మద్ అని నామకరణం చేసినచో ఇద్దరు ముహమ్మద్‌లు, ఇద్దరు అహ్మద్‌లు కారను విషయము విధితమే. ఇదే విధముగా ప్రతిరూపములో ఒకరిని సందేశహరుడు, అవతారుడు అనడంతో ఖాతమున్నబియ్యీన్ ముద్రకు ఎలాంటి అవరోధం కలుగదు. ఎందుకనగా ప్రతిరూపము వేరే ఉనికి కాదు. అటులైనచో ముహమ్మద్ నామముతో కూడిన ప్రవక్తుత్వము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకే పరిమితమైపోవును. ప్రతిరూపములో వైరుధ్యము వుండదను విషయముపై సందేశహరులందరు అలైహిముస్సలాం ఏకగ్రీవముగా యున్నారు. ఎందుకనగా ప్రతిరూపము ఈ క్రింది అంశము ప్రకారముండును.

من تو شُدم تو من شُدی     من تن شُدم تو جاں شُدی
تاکس نہ گوید بعد زیں     من دیگرم تو دیگری

(అనగా నేను నువ్వు, నువ్వు నేనైతిమి. నేను శరీరము కాగా నీవు ప్రాణమైతివి. నేటి తర్వాత నేను వేరు, నువ్వు వేరని ఎవరు అనలేరు.)

హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరల ప్రపంచములో వచ్చినచో

ఖాతమున్నబియ్యీన్ ముద్రను తొలగించనిదే ఎలా ప్రపంచములో రాగలరు? ఖాతమున్నబియ్యీన్ అను పదము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వముపై ఒక దైవ ముద్ర. ఈ ముద్రను తొలగించుట ఇక సాధ్యము కాదు. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్క సారి కాదు వెయ్యి సార్లు కూడ ప్రతిరూపములో అవతరించే అవకాశమున్నది. ప్రతిరూపములో, విశిష్టతలతో సహా తమ ప్రవక్తుత్వమును కూడ బహిర్గతపరచవచ్చును. ఈ ప్రతిరూపము అల్లాహ్ తరపున నిర్ణయించబడిన ఒక వాగ్దానము. అందుకే అల్లాహ్ ఇట్లు నుడివెను. - وَاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ సందేశహరులకు తమ ప్రతిరూపములపై కోపము రాదు. ఎందుకనగా వారు వారి రూపము, అడుగననే యుందురు. కాని ఇతరునిపై తప్పక పౌరుషము యుండును. మీరాజ్ రాత్రి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్థానమును దాటి ముందుకు పోయినందున హజ్రత్ మూసా అలైహిస్సలాం రోధించుచు తమ పౌరుషమును బహిర్గత పరచిరి. నీ తర్వాత ఏ సందేశహరుడు అవతరించడని అల్లాహ్ తెలిపిన స్థితిలో అతని ప్రవచనమునకు విరుద్ధముగా ఈసా (అ) ను పంపినచో ఈ విషయము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బాధకు ఎంత కారణమగును. సారాంశమేమనగా ప్రతిరూప ప్రవక్తుత్వముతో ఖత్మె నబువ్వత్‌నకు ఎలాంటి తేడా రాదు, ముద్ర కూడ తొలగించబడదు. కాని ఇతర సందేశహరుడు వచ్చినచో ఇస్లాంనకు అవమానము కలుగును. ఇందులో అనగా దజ్జాల్‌ను ఓడించు గొప్ప కార్యము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కాక ఈసా అలైహిస్సలాంతో జరిగినచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు

తీవ్ర అవమానము ఏర్పడును. وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ۔ సూక్తి నవూజుబిల్లాహ్ దీని వలన అసత్యమగును. ఈ సూక్తిలో ఒక భవిష్యవాణి గలదు. అదేమనగా ప్రవక్తుత్వముపై ప్రళయ దినము వరకు ముద్ర పడినది. ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వంత ఉనికి అయిన ప్రతి రూపము తప్ప ప్రవక్తల వలె అల్లాహ్‌తో స్పష్టముగా సంభాషించే శక్తి మరెవరికి లేదు. ఆది నుండి వాగ్దానించబడిన ఆ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రతి రూపమును నేనే. అందుకే ప్రతిరూప ప్రవక్తుత్వము నాకు అందించబడినది. ఈ ప్రవక్తుత్వమునకు ఎదురుగా మొత్తం ప్రపంచము నిస్సహాయ స్థితిలో గలదు. ఎందుకనగా ప్రవక్తుత్వముపై ముద్ర గలదు. ముహమ్మదీయ సర్వ విశిష్టతలతో కూడ ఒక ముహమ్మదీయ ప్రతిరూపము అంతిమ కాలములో నిర్ణయించబడెను. కనుక అది ప్రత్యక్షమయ్యెను. ఈ కిటికీ తప్ప మరే కిటికీ ప్రవక్తుత్వ చెలిమ నుండి నీరు తీసుకొనుటకు మిగిలి లేదు. క్లుప్త విషయమేమనగా ప్రతిరూప ప్రవక్తుత్వము, అవతరణతో అంతిమ అను ముద్ర తొలగించబడదు. హ్రజత్ ఈసా అలైహిస్సలాం అవతరణతో وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ۔ తప్పక అసత్యమగును. ఈ అనవసర, విశ్వాసమునకు విరుద్ధమైన విషయము పవిత్ర ఖుర్ఆన్‌లో లేదు. పై సూక్తికి స్పష్టముగా విరుద్ధముగానున్నందున ఎట్లుండును. కాని ఒక ఛాయ రూపమైన సందేశహరుడు, అవతారుని రాక పవిత్ర ఖుర్ఆన్ నుండి నిరూపితమైనది. ఇది وَآخَرِينَ مِنْهُمْ సూక్తి ద్వారా స్పష్టమైనది. ఇందులో గల విజ్ఞాన విషయమేమనగా అనుచరులనబడిన పక్షమును ఇందులో ప్రస్తావించబడెను. కాని ఇక్కడ ఆ ఛాయరూపము అనగా వాగ్దత్త మసీహ్

ప్రస్తావన స్పష్టముగా చేయబడలేదు. అందు వల్లనే వారు అనుచరులనబడిరి. అనుచరుల వలె ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శిక్షణ పొందినట్లు భావించబడిరి. ఈ ప్రస్తావన చేయకపోవడానికి కారణమేమనగా అతని ఛాయంరూప ప్రవక్తృత్వము, అవతారముతో అంతిమ ముద్ర తొలగించబడనందున ఆ ఛాయరూపము స్వంత ఉనికిగా భావించబడెను. إِنَّآ أَعْطَيْنَاكَ الْكَوْثَرَ ○ (అల్ కౌసర్) లో కూడ ఒక ఛాయరూపుని వాగ్దానము చేయబడినది. అతని కాలములో కౌసర్ వెలువడును. అనగా ధార్మిక శుభముల చెలిమలు ప్రవహించును. ప్రపంచములో అధికముగా నిజమైన ముస్లిములు వ్యాపింతురు. ఈ సూక్తిలో కూడ శారీరక సంతానమును అల్పముగా భావించి ఛాయరూప సంతాన భవిష్యవాణి చేయబడెను. అల్లాహ్ నాకు ఈ సత్కారము అందించెను. అనగా నేను ఇస్రాయీల్ సంతతికి చెందిన వాడిని కూడ, ఫాతిమీయుడని కూడ. రెండు రక్తములతో భాగము పొందినాను. కాని నేను ఆధ్యాత్మిక బంధము అనగా ఛాయరూపమునకు ప్రాధాన్యతనిత్తును. ఈ మొత్తం వ్యాస ఉద్ధేశమేమనగా మూర్ఖ వ్యతిరేకులు ఈ వ్యక్తి సందేశహరునిగా, అవతారునిగా ప్రకటన చేయుచున్నాడని నా గురించి ఆరోపింతురు. నేను అలాంటి ప్రకటన చేయలేదు. వారు ఊహించే విధముగా నేను సందేశహరుడను లేదా అవతారున్ని కాదు. నేనింతకు ముందు ప్రస్తావించిన విధముగా నేను సందేశహరుడను, అవతారుడను. దురుద్దేశముతో నా గురించి సందేశహరుని, అవతారుని ప్రకటన నింద చేయు వ్యక్తి అసత్యుడు, అపవిత్రుడు. ఛాయరూపము నన్ను సందేశహరునిగా, అవతారునిగా చేసెను.

అందుకే అల్లాహ్ పదే పదే ఛాయరూపముగా నా పేరు సందేశహరుడు, అవతారుడని సూచించెను. నా ఆత్మ మధ్యలో లేదు. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం యున్నారు. ఈ కోణములోనే నా పేరు ముహమ్మద్, అహ్మద్ అయ్యెను. కనుక ప్రవక్తుత్వము, అవతారము మరొకరి వద్దకు పోలేదు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వస్తువు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్ధనే యున్నది. అలైహిస్సలాతు వస్సలాం.

ఇట్లు

**మిర్జా గులాం అహ్మద్,**

ఖాదియాన్

5 నవంబర్ 1901

# అనుబంధము

# తమ ప్రవక్తృత్వము గురించి

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాతు వస్సలాం అన్నిటి కంటే చివరి ఉత్తరము

**పత్రిక అఖ్బారె ఆమ్‌లో 26 మే 1908**

తేదీన ప్రచురితమైనది. దీని నకలు బదర్ పత్రిక సంపుటి 7 సంచిక 33లో 11 జూన్ 1908 తేదీన ముద్రించబడినది.

17 మే 1908 తేదీన లాహోర్‌లో జరిగిన ఆహ్వాన సమావేశములో హజ్రత్ అఖ్దస్ (అ) ఉపన్యసించిన ప్రసంగము వలన అపోహ కలిగి వారు ఆహ్వాన సమావేశములో ప్రవక్తృత్వ ప్రకటనను తిరస్కరించిరని పత్రిక అఖ్బారె ఆమ్ 23 మే 1908 తేదీన ప్రచురించినది. అదే రోజు హుజూర్ ఈ తప్పుడు వార్తను ఖండించుచు పై పత్రిక సంపాదకునికి ఒక ఉత్తరము వ్రాసిరి. హజ్రత్ అఖ్దస్ (అ) గారి ఆ ఉత్తరము ఇట్లు గలదు.

“గౌ॥ పత్రిక అఖ్బారె ఆమ్ సంపాదకులు గారు! పత్రిక అఖ్బారె ఆమ్ సంచిక దివి: 23 మే 1908లోని మొదటి కాలమ్‌లో రెండవ వరుసలో నా గురించి నేను ప్రవక్తృత్వమును తిరస్కరించినట్లు వార్త ప్రచురించబడినది. దీనికి సమాధానముగా స్పష్టము చేయునదేమనగా ఈ సమావేశములో

నేను కేవలము ఇట్లు ప్రసంగించితిని. నేను సదా నా రచనల ద్వారా ప్రజలకు తెలుపుచున్నదే, ఇప్పుడు ప్రస్తావించుచున్నాను. ఈ ఆరోపణ అనగా ఇస్లాంతో నాకు ఎలాంటి సంబంధము వుండని విధముగా నేను ప్రవక్తృత్వ ప్రకటన చేయుచున్నాను, నేను స్వతంత్ర ప్రవక్తగా నిర్ణయించుకొన్నాను, పవిత్ర ఖుర్‌ఆన్ అనుసరణ అవసరం లేదు, విడి విడిగా కలిమా, విడి విడిగా ఖిబ్లా సృష్టించుకొన్నాను. ఇస్లాం శాసనమును రద్దుపరచినాను, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ, విధేయత పరిధిని దాటి పోయినానను ఈ ఆరోపణ సమంజసము కాదు. ఇటువంటి ప్రవక్తృత్వ ప్రకటన అవిశ్వాసమగునని నా అభిప్రాయము. ఇటువంటి ప్రవక్తృత్వ ప్రకటన నాది కాదని నేటి నుండే కాదు ఎల్లప్పుడు ఇదే వ్రాయుచు వచ్చుచున్నాను. ఇది పూర్తిగా నాపై అపనిందయే. నేను ఏ విధముగా ప్రవక్త ననబడునో నేను అల్లాహ్‌తో సంభాషించు సత్కారము పొందినాను. అతడు నాతో అధికముగా మాట్లాడును, సంభాషించును. నా మాటలకు అతడు సమాధానమిచ్చును. అనేక పరోక్ష విషయములు నాకు తెలుపును. రాబోవు కాలముల గురించి తనతో ప్రత్యేక సామీప్యము కలుగనంతవరకు అందించని రహస్యము నాకందించును. ఈ విషయముల అధికముల వల్లనే అతడు నా పేరు ప్రవక్త అని పెట్టెను. కనుక నేను అల్లాహ్ ఆదేశము ప్రకారము ప్రవక్తను. నేను దీనిని నిరాకరించినచో నాతో పాపమగును. ఈ స్థితిలో అల్లాహ్ నా పేరు ప్రవక్త పెట్టినందుకు నేనెట్లు నిరాకరించగలను. ఈ ప్రపంచమును వీడి పోయేంత వరకు నేను దీనిని విశ్వసింతును. ఇస్లాం నుండి తనను తాను వీడదీయు విధముగా లేదా ఇస్లాం ఏదేని ఆదేశమును తిరస్కరించే విధముగా

నేను ప్రవక్తను కాను. పవిత్ర ఖుర్ఆన్ ప్రవేశపెట్టిన కావిడి క్రింద నా మెడ గలదు. ఒక్క బిందువు లేదా అక్షరమును తొలగించే ధైర్యము ఎవరికి లేదు. అరబి లేదా ఇబ్రాని భాషలో అల్లాహ్‌తో అధికముగా సువార్తవాణి పొందు వ్యక్తిని ప్రవక్త అందురు. నేను కేవలము అదే భావములో ప్రవక్త అనబడుదును. అధికముగా కానిచో ఈ భావము ఋజువు కాదు. ఉదా॥ ఒక వ్యక్తి ఒక్క పైసాతో ధనికుడనబడ లేడు. అల్లాహ్ తన వచనముతో అధికాధికముగా నాకు పరోక్ష విద్య అందించినాడు. వేలాది సంకేతములను నా హస్తమున బహిర్గత పరచెను. ఇంకా పరచుచున్నాడు. నేను స్వంతముగా పొగుడుకొనుట కాదు అల్లాహ్ అనుగ్రహము, అతని వాగ్దానము వలన తెలుపుచున్నాను. మొత్తం ప్రపంచమును ఒక వైపు నిలిపి, నన్ను ఒక వైపు నిలిపి దైవదాసులను పరీక్షించుటకు ఏదైనా విషయము ప్రవేశిపెట్టినచో అల్లాహ్ ఈ పోటీలో నన్ను విజయవంతము చేయును. అన్ని విధాలా పోటీలో అల్లాహ్ నా వెంట యుండును. ప్రతి మైదానములో అతడు నాకు విజయము నందించును. ఈ కారణము వల్లనే అల్లాహ్ నా పేరు ప్రవక్త అని పెట్టెను. నేటి కాలములో అధిక సంభాషణ, పరోక్ష విద్య విషయములను తెలుపు సమాచారము నాకు మాత్రమే ప్రసాదించెను. సాధారణముగా ప్రజలకు స్వప్నములు చూపబడును, కొందరికి దైవవాణి కూడ అందును. కొంత మేరకు అస్పష్టముగా పరోక్ష విద్య కూడ అందించబడును. కాని ఆ దైవవాణి అతి అల్పముగా యుండును. పరోక్ష వార్తలు కూడ దానిలో చాలా తక్కువ యుండును. అల్పముగా యుండి సందేహాస్పద, మలిన, మానసిక ఆలోచనలతో కూడి యుండును. ఇటువంటి స్థితిలో ఎవరి దైవవాణి, పరోక్ష

విద్య మలినము, లోపము నుండి పవిత్రముగా యున్నదో వారిని ఇతర సాధారణ మానవులతో కలుపకూడదని సత్యస్వభావము గల వివేకము కోరును. అతనిలో ఇతరులలో ఒక స్పష్టమైన భేదము కనిపించుటకు ప్రత్యేక నామముతో పిలువవలెనని ఆశించును. కనుక ఒక విశిష్ట నామముతో గుర్తు చేయుటకు అల్లాహ్ నా పేరు ప్రవక్త అని పెట్టెను. వారిలో నాలో ఒక తేడా కనిపించుటకు నాకు గౌరవప్రదమైన బిరుదు ఇచ్చెను. ఈ భావములో రాబోవు మసీహ్ ముస్లిం అగునను మన సయ్యద్ (యజమాని), మౌలా (నాయకులు) భవిష్యవాణి పూర్తి అగుటకు నేను ప్రవక్తను, ముస్లింను కూడ. లేనిచో హజ్రత్ ఈసా రెండవ సారి అవతరించు విషయము ఒక అసత్య ఆశ, అబద్ధ కోరిక ప్రజలలో నాటుకపోయినది. వారు ముస్లిం ఎలా కాగలరు. ఆకాశము నుండి దిగి వారు క్రొత్తగా ముస్లిం కాగలరా ? లేదా అప్పుడు మన నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియాగా యుండరా ?

وَالسَّلَامُ عَلٰی مَنِ اتَّبَعَ الْهُدٰی.

ఇట్లు

**మిర్జా గులాం అహ్మద్,**

23 మే 1908

లాహోర్ నగరము నుండి